**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 27.05.2018.**

# <u>ప్రజలకు ఇబ్బంది లేకుండా నిర్ధేశించిన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకోవాలని విజ్ఞప్తి</u>

కానూరు సిద్దార్ధ ఇంజనీరింగ్ కళాశాల నందు ది.27.05.2018 నుండి 29.05.2018 వరకు (మూడు రోజుల పాటు) తెలుగు దేశం మహానాడు కార్యక్రమం జరుగనున్న విషయం విధితమే.

మహానాడు సందర్భంగా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడంతో పాటు ముఖ్యంగా ట్రాఫిక్‌పై దృష్టిసారించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఈ కార్యక్రమం సందర్భంగా నగరంలోని మరియు విజయవాడ మీదుగా ప్రయాణించు పలు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు ట్రాఫిక్ మళ్ళింపులు చర్యలు అలాగే మహానాడుకు విచ్చేసే, ప్రముఖులు, కార్యకర్తలు మరియు ఆహుతుల సౌకర్యం కోసం సభ ప్రాంగణానికి సమీపంలోనే పార్కింగ్ ఏర్పాట్లను చేయడం జరిగింది.

మహానాడు సందర్భంగా కార్యక్రమానికి వచ్చేసే కొంత మంది కార్యకర్తలు మరియు ఆహుతులు చుట్టు ప్రక్కల రోడ్లపై అలాగే సందుల్లో తమ వాహనాలను నిలుపుదల చేస్తున్నారు. దీని వలన ఆ రోడ్ల ద్వారా ప్రయాణం చేసే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ప్రజలకు ఇబ్బంది లేకుండా మహానాడుకు విచ్చేసే వారు వారి వాహనాలను పోలీసు శాఖ నిర్ధేశించిన ప్రదేశాల్లో పార్కింగ్ చేసుకుని సహకరించాలని మనవి చేస్తున్నాము.

⇨ <u>వాహనదారులకు పార్కింగ్ ప్రదేశాలు :</u>

☆ **మచిలీపట్నం** వైపు నుండి విచ్చేసే వాహనదారులు తమ వాహనములు అనుమోలు గార్డెన్స్ **(పార్కింగ్ ప్రదేశం-2)** అనుమోలు గార్డెన్స్ ఎదురుగా **(పార్కింగ్ ప్రదేశం-3)** నందు పార్కింగ్ చేసుకోవాలి.

☆ **గన్నవరం** వైపు నుండి విచ్చేసే వాహనదారులు తమ వాహనములు పి.వి.పి సిద్ధార్థ కాళాశాల వెనుక **(పార్కింగ్ ప్రదేశం-1)** అన్నే కళ్యాణమండపం దగ్గరలో గల ఖాళీ ప్రదేశం **(పార్కింగ్ ప్రదేశం-4)** అన్నే కళ్యాణమండపం వెనుక **(పార్కింగ్ ప్రదేశం-5)** నందు పార్కింగ్ చేసుకోవాలి.

☆ **గుంటూరు** వైపు నుండి విచ్చేసే వాహనదారులు తమ వాహనములు ధనేకుల కళ్యాణమండపం **(పార్కింగ్ ప్రదేశం-7)** యార్లగడ్డ గ్ర్యాండ్‌డ్యూర్ వెనుక **(పార్కింగ్ ప్రదేశం-8)**, రాధకృష్ణ వే బ్రిడ్జి **(పార్కింగ్ ప్రదేశము-6)**, అనుమోలు గార్డెన్స్ **(పార్కింగ్ ప్రదేశం-2)** నందు పార్కింగ్ చేసుకోవాలి.

☆ **హైదరాబాద్** వైపు నుండి విచ్చేసే వాహనదారులు తమ వాహనములు పి.వి.పి సిద్ధార్థ కళాశాల వెనుక **(పార్కింగ్ ప్రదేశము-1)**, అన్నే కళ్యాణమండపం వెనుక **(పార్కింగ్ ప్రదేశము-5)** నందు పార్కింగ్ చేసుకోవాలి.

--××--